News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :37 | ఖమ్మం | శనివారం,మార్చి 23, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## నువ్వు గేట్లు ఎత్తి రాజకీయాలు చేస్తే, కరెంట్ సంగతి ఎవరు చూడాలి?

### రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మండిపాటు

- ఎన్నికల సమయంలో పీసీసీ చీఫ్ అవతారం ఎత్తుతానని... గేట్లు ఎత్తుతానని రేవంత్ అనడంపై ఆగ్రహం
- కమీషన్లు రావనే ఎన్టీపీసీ దగ్గర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు చేయడం లేదని ఆరోపణ
- కమీషన్ల కోసం ప్రైవేట్ సంస్థల నుంచి విద్యుత్ కొనటానికి ముఖ్యమంత్రి ప్లాన్ చేస్తున్నారన్న బీజేపీ నేత



సీకే న్యూస్ హైదరాబాద్ : రేవంత్ రెడ్డీ.. నువ్వు గేట్లు ఎత్తి రాజకీయాలు చేస్తే, కరెంట్ సంగతి ఎవరు చూడాలి? అని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... వేసవి ప్రారంభం కాగానే విద్యుత్ కోతలు మొదలయ్యాయని విమర్శించారు. 100 రోజులుగా ముఖ్యమంత్రి హోదాలో రోజుకు 18 గంటలు పని చేశానని, ఇప్పుడు ఎన్నికల సమయంలో పీసీసీ చీఫ్ అవతారం ఎత్తుతానని, గేట్లు ఎత్తుతానని రేవంత్ అంటున్నారని ధ్వజమెత్తారు. అలా అయితే కరెంట్ సమస్యలు ఎవరు చూసుకోవాలని నిలదీశారు.
కమీషన్లు రావనే ఉద్దేశంతో ఎన్టీపీసీ దగ్గర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించకుంటే విద్యుత్‌ను వేరే రాష్ట్రానికి మళ్లిస్తామని ఎన్టీపీసీ హెచ్చరికలు చేస్తోందన్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం మౌనంగా ఉందని మండిపడ్డారు. కమీషన్ల కోసం ప్రైవేట్ సంస్థల నుంచి విద్యుత్ కొనటానికి ముఖ్యమంత్రి ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ చేసిన తప్పులనే రేవంత్ రెడ్డి చేస్తున్నారన్నారు. విద్యుత్ కొనుగోళ్లపై గతంలో విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు.

వివరాలు 2లో..

- 195 కోట్లు ఇచ్చిన మేఘా
- ఫార్మా కంపెనీల వాటాయే అధికం
- ఆ తర్వాతి స్థానంలో రియల్ ఎస్టేట్ సంస్థలు
- క్విడ్ ప్రోకో పైనా అనుమానాలు




## బీఆర్ఎస్‌కు రూ. 28.75 కోట్లు ఇచ్చిన అజ్ఞాత దాత

సీకే న్యూస్ హైదరాబాద్ : ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారంలో దాతల పేర్లు బయటికి వచ్చాయి. బీఆర్ఎస్ కు మొత్తం రూ. 1,322 కోట్లు బాండ్ల రూపంలో వచ్చాయి. బీఆర్ఎస్ కు డొనేషన్లు ఇచ్చన వారిలో మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ అగ్రస్థానంలో నిలిచింది. ఈ కంపెనీ రెండు దఫాలుగా 195 కోట్ల రూపాయలను విరాళంగా అందించింది. ఓ అనౌన్ డోనర్ 28.75 కోట్ల రూపాయ లను బీఆర్ఎస్ కు అందించడం చర్చనీయాంశంగా మారింది. జాబితాలో అందరి పేర్లు కనిపిస్తున్నారు.. ఏడో నంబర్ గడిలో అనౌన్ డోనర్.. బ్రాకెట్లో నాట్ అవైలబుల్ అని ఉంది. ఇంతకూ ఎవరా అనౌన్ డోనర్ అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. కేసీఆర్ హయాంలో నిర్మితమైన కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పలు కాంట్రాక్టుల్లో మేఘా సంస్థ పనులు చేసింది. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పనులు సైతం మేఘా కంపెనీకే దక్కడం గమనార్హం. ఈ సంస్థ 195 కోట్ల సమర్పించుకోవడం విశేషం. ఆ తర్వాత స్థానంలో ఫార్మా కంపెనీలు నిలిచాయి. హెటిరో డ్రగ్స్ నుంచి రెండు దఫాలుగా యాభై కోట్ల రూపాయలు విరాళంగా వచ్చాయి. అయితే ఈ సంస్థ ఎండీకి రాజ్యసభ ఎంపీ పదవి దక్కడం గమనార్హం. మూడో స్థానంలో రియల్ ఎస్టేట్ సంస్థలు ముందున్నాయి. ఇందులో ఎమ్మెల్సీ వెంకటరామిరెడ్డి సమీప బంధువుకు సంబంధించిన రాజ్ పుష్ప ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఉంది. ఈ సంస్థ బీఆర్ఎస్ పార్టీకి రూ. 20 కోట్లు బాండ్ల రూపంలో సమర్పించింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలకు ముందు మూడు దఫాలుగా బీఆర్ఎస్ పార్టీకి వెయ్యి కోట్ల రూపాయలు బాండ్ల రూపంలో రావడం విశేషం. కరోనా కష్టసమయంలో రెట్టింపు ధరలకు మందులు, ఇంజక్షన్లు అమ్ముకున్న సంస్థలన్నీ అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీకి నిధుల వరద పారించినట్టు తెలుస్తోంది. ప్రతి ఉప ఎన్నికకు ముందు గులాబీ పార్టీకి విరాళాల రూపంలో భారీగా నిధులు వచ్చాయి. 2021లో దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికలకు

వివరాలు 2లో..

## కేజ్రీవాల్ అరెస్ట్ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు

- కేజ్రీవాల్, కవిత అరెస్ట్‌లపై కేసీఆర్ తీవ్ర ఆగ్రహం
- ప్రతిపక్షాలు లేకుండా చేయాలనే ఏకైక లక్ష్యంతో బీజేపీ పని చేస్తోందని విమర్శ
- మొన్న హేమంత్ సోరెన్, నిన్న కవిత, నేడు కేజ్రీవాల్ అరెస్ట్‌లు ఇందుకు నిదర్శనమన్న కేసీఆర్

వివరాలు 2లో..



## ఆరో రోజు ముగిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఈడీ విచారణ

- ఆదివారం నుంచి కవితను విచారిస్తున్న ఈడీ అధికారులు
- నేడు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచనున్న ఈడీ
- ములాఖత్ సమయంలో కవితతో తనయుడి భేటీ

ఢిల్లీ మద్యం కేసులో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు శుక్రవారం... ఆరో రోజు విచారించారు. శుక్రవారం సాయంత్రం ఆమెను అరెస్ట్ చేసిన ఈడీ మరుసటి రోజు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచింది. న్యాయస్థానం ఆమెను వారం రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించింది. ఆమెను రేపు తిరిగి కోర్టులో హాజరుపరచాల్సి ఉంది. మరోవైపు, ములాఖత్ సమయంలో తన తల్లిని, తనయుడిని కలిసేందుకు ఈడీ మూడు రోజుల క్రితం కవితకు అనుమతించింది. దీంతో నిన్న కవిత శోభమ్మ ఆమెను కలిశారు. ఈ రోజు కవిత తనయుడు కలవనున్నారు.



## పిఠాపురం నుంచే ప్రచారానికి శ్రీకారం చుట్టాలని పవన్ కల్యాణ్ నిర్ణయం

- పిఠాపురం అసెంబ్లీ బరిలో దిగుతున్న పవన్ కల్యాణ్
- ఈ ఉదయం జనసేన నేతలతో పవన్ సమావేశం
- పిఠాపురం కేంద్రంగా రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం సాగించాలని నిర్ణయం
- ఇకపై పిఠాపురం నుంచే రాకపోకలు



సీకే న్యూస్ హైదరాబాద్ :జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం నుంచే రాష్ట్ర స్థాయి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇవాళ ఉదయం పవన్ కల్యాణ్ జనసేన నేతలతో సమావేశం అయ్యారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు. పురూహూతిక దేవికి పూజలు నిర్వహించిన అనంతరం, వారాహి వాహనంలో ప్రచారానికి బయల్దేరాలని పవన్ నిర్ణయించారు. పిఠాపురం నియోజవకర్గంలోనే మూడ్రోజులు ప్రచారం నిర్వహించనున్న

వివరాలు 2లో..

### రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ నాయకత్వంలో పనిచేయడం లేదు...

## మోదీకి అనుకూలంగా ఉన్నారు

- మద్యం కేసులో ఖర్గే, రాహుల్ గాంధీ స్పందిస్తున్న తీరుకు భిన్నంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఆగ్రహం
- సీఎం తీరు బీజేపీకి బీ టీమ్ లీడర్‌లా కనిపిస్తోంది తప్ప కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా వ్యవహరించడం లేదని వ్యాఖ్య
- బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టేందుకే బీజేపీ తరఫున వకాల్తా పుచ్చుకొని అసత్యాలు చెబుతున్నారని ఆగ్రహం



వివరాలు 2లో..

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు 6 రోజుల పాటు ఈడీ కస్టడీ విధించిన కోర్టు

- ఈ నెల 28వ తేదీ వరకు కేజ్రీవాల్‌ను విచారించనున్న ఈడీ
- కేజ్రీవాల్‌ను పది రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని కోరిన ఈడీ
- ఇరువైపుల వాదనల అనంతరం ఆరు రోజుల కస్టడీకి ఇచ్చిన కోర్టు



వివరాలు 2లో..

### విశాఖ డ్రగ్స్ వ్యవహారం...

## పురందేశ్వరి కొడుకు, వియ్యంకుడికి ఆ కంపెనీతో సంబంధాలున్నాయి



- విశాఖలో 25 వేల కిలోల డ్రగ్స్ సీజ్
- రాజకీయ రంగు పులుముకున్న డ్రగ్స్ వ్యవహారం
- దీని వెనుక అధికార పక్షం ఉన్నట్టు అనుమానంగా ఉందన్న చంద్రబాబు
- చంద్రబాబు బంధువులే దీని వెనుక ఉన్నారన్న సజ్జల

సీకే న్యూస్ హైదరాబాద్ : విశాఖలో సీబీఐ సీజ్ చేసిన 25 వేల కిలోల డ్రగ్స్ కంటైనర్ వ్యవహారం రాజకీయ రంగు పులుముకుంది. ఈ అంశం టీడీపీ, వైసీపీ మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధానికి కారణమైంది. విశాఖ పోర్టులో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టివేత విస్మయం

వివరాలు 2లో..

# మరోసారి ఆర్కే మాటలు నమ్మి మోసపోవద్దు

- మొదటి పేజి తరువాయి

మంగళగిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ రెండుసార్లు ఆళ్ల రామకృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారు... మీ జీవితంలో ఏమైనా మార్పు వచ్చిందా?అని ప్రశ్నించారు. "రెండు నెలల క్రితం ఆర్కే వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తూ... జగన్ మంగళగిరి నియోజకవర్గానికి ఇచ్చిన ఏ హామీ నిలబెట్టుకోలేదని, అందుకే పార్టీ మారుతున్నాని చెప్పారు. కొండ, కాలువ పోరంబోకు, రైల్వే, అటవీ, దేవాదాయ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి పట్టాలిస్తానని అన్నారు. చేనేతలను ఆదుకుంటానని, మంగళగిరికి ప్రతి ఏడాది 2వేల కోట్ల ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఈ హామీలన్నీ ఏమయ్యాయి? ప్రత్యేక నిధులు, ఇళ్ల పట్టాలు ఏమయ్యాయి? ప్యాకేజి కుదిరాక మళ్లీ వైసీపీలో చేరి జగనంతటోడు లేడంటున్నారు. అందుకే ఆయనకు కరకట్ట కమలహాసన్ అని పేరుపెట్టా. అమరావతే రాజధానిగా ఉంటుందని చెప్పి, ఎన్నికల్లో గెలిచాక మూడు రాజధానులకు మొదట ఓటేసింది ఆర్కేనే. ఆయన మాటలు నమ్మి మంగళగిరి ప్రజలు మరోసారి మోసపోవద్దు" అనిలోకేశ్ స్పష్టం చేశారు.

**దేశమంతా మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేస్తా**

2019లో 21 రోజుల ముందు మంగళగిరి నియోజకవర్గానికి వచ్చాను. అప్పుడు మీ సమస్యలు నాకు తెలియవు, నా గురించి మీకు తెలియదు. అయినా బేతపూడిలో నాకు మెజారిటీ ఇచ్చారు. ఏదేమైనా మంగళగిరిలో నేను ఓడిపోయినప్పటికీ ఇక్కడి ప్రజల కోసం 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపిస్తే దేశం మొత్తం మంగళగిరి వైపు చూసేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తాం. కాలువ, కొండ పోరంబోకు, దేవాదాయ, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి ఇళ్ల స్థలాలను రెగ్యులరైజ్ చేసి పట్టాలిస్తాం.

కృష్ణానది నుంచి పైప్ లైన్ వేసి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. మంగళగిరి నియోజకవర్గంలో 20 వేల ఇళ్లు కట్టించి ఇస్తాం. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెంచిన కరెంట్ ఛార్జీలు, పన్నుల భారం తగ్గిస్తాం.

# విశాఖ డ్రగ్స్ వ్యవహారం... పురందేశ్వరి కొడుకు, వియ్యంకుడికి ఆ కంపెనీతో సంబంధాలున్నాయి

- మొదటి పేజి తరువాయి

కలిగిస్తోందని, ఈ విషయంలో రాష్ట్ర పోలీసులు, పోర్టు సిబ్బంది సహకరించకపోవడంతో చూస్తుంటే దీని వెనుక అధికార పక్షం ఉన్నట్టుగా కనిపిస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల కోసం వైసీపీ హైకమాండ్ డ్రగ్స్ తెప్పించనట్టుగా ఉందని ఆరోపించారు. అయితే, చంద్రబాబు వ్యాఖ్యలను ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఖండించారు. చంద్రబాబుకు మతి ఉండే మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. టీడీపీ నేతలు కావాలనే వైసీపీపై ఆరోపణలు చేస్తున్నారని... డ్రగ్స్ వ్యవహారం వెనుక టీడీపీ, బీజేపీ నేతలు ఉన్నారన్న సందేహం కలుగుతోందని అన్నారు. పురందేశ్వరి బంధువులకు ఆ కంపెనీతో సంబంధాలు ఉన్నాయని, పురందేశ్వరి కొడుకు ఆ కంపెనీలో భాగస్వామిగా ఉన్నారని వెల్లడించారు. పురందేశ్వరి వియ్యంకుడు కూడా అదే కంపెనీలో భాగస్వామి అని తెలిపారు. వారు ప్రమోట్ చేసిన కంపెనీ నుంచి ఆ తర్వాత విడిపోయారని సజ్జల వివరించారు. టీడీపీ నేతలు అరిచే అరుపులు వింటుంటే, ఈ వ్యవహారం వెనుక ఉన్నది వీళ్లేనేమో అనిపిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. టీడీపీ

నేతలు తమపై ఉద్దేశపూర్వకంగానే ఆరోపణలు చేస్తున్నారని సజ్జల స్పష్టం చేశారు. ఎప్పుడో బ్రెజిల్ అధ్యక్షుడు గెలిస్తే విజయసాయిరెడ్డి ట్వీట్ చేశాడని, దాన్ని పట్టుకువచ్చి ఈ డ్రగ్స్ వ్యవహారానికి అంటగడుతున్నారని మండిపడ్డారు. థర్డ్ గ్రేడ్ కంటే హీనమైన వ్యక్తి నారా లోకేశ్ అని, బజారు స్థాయికి దిగజారిన వ్యక్తి చంద్రబాబు అని ఘాటు విమర్శలు చేశారు.

# రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ నాయకత్వంలో పనిచేయడం లేదు... మోదీకి అనుకూలంగా ఉన్నారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో పని చేయడంలేదని... ఆ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా, బీజేపీకి, ప్రధాని మోదీకి అనుకూలంగా పని చేస్తున్నారని మరోసారి తేలిపోయిందని బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మద్యం కేసులో ఈడీ, సీబీఐ విషయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తున్న తీరుకు భిన్నంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి తీరు బీజేపీకి బీ టీమ్ లీడర్‌లా కనిపిస్తోంది తప్ప కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా వ్యవహరిస్తున్నట్లుగా కనిపించడం లేదన్నారు.

మద్యం పాలసీ కేసు విషయంలో ఇన్నాళ్లు తాము చెబుతున్నదే ఇప్పుడు ఖర్గే, రాహుల్ గాంధీ చెప్పారన్నారు. దర్యాప్తు సంస్థలను ప్రధాని మోదీ తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. మద్యం కేసు పేరుతో రాజకీయ వేధింపులు సరికాదన్నారు. ఈ విషయంలో తమ వాదనను ఏఐసీసీ కూడా బలపరిచిందన్నారు. మద్యం కేసు అనేది ఒక కుట్ర అని... తప్పుడు కేసులు బనాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులను కాంగ్రెస్ అగ్రనేతలు కూడా చెబుతున్నారని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాత్రం ఏఐసీసీ నాయకులకు భిన్నంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

మద్యం కేసులో నిందితుల అరెస్ట్ ఇప్పటికే ఆలస్యమైందని కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదని,

ఆరెస్సెస్ భావజాలం నిండి ఉన్న మోదీ మనిషి అన్నారు. తాము ముందు నుంచీ అదే చెబుతున్నామని... అది అదే ఇప్పుడు నిజమని తేలిందన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్న విషయం మరిచినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేవలం బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకు బీజేపీ తరఫున వకాల్తా పుచ్చుకొని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# బీఆర్ఎస్‌కు రూ. 28.75 కోట్లు ఇచ్చిన అజ్ఞాత దాత

- మొదటి పేజి తరువాయి

ముందు రూ.85 కోట్లు బాండ్లుగా వచ్చాయి. 2022లో మునుగో డు ఉప ఎన్నికలకు ముందు 92 కోట్లు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒకే రోజు 663 కోట్ల రూపాయలు బాండ్ల రూపంలో రావడం గమనార్హం.

**క్విడ్ ప్రోకో జరిగిందా..?**

ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారంలో భారీగా డబ్బును విరాళంగా ఇచ్చిన సంస్థలకు గులాబీ పార్టీ ఎలాంటి మేలు చేసి ఉంటుంది..? సదరు సంస్థ వ్యాపారాలేంటి..? అన్న అంశాలు చర్చకు వస్తున్నాయి. విరాళాలు అందించి తమ పనులను చేయించుకున్నారా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక భాగస్వామిగా ఉన్న మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ ఫ్రాస్టక్చర్ కంపెనీ రెండు దఫాలుగా 195 కోట్ల రూపాయలను బాండ్ల రూపంలో ఇవ్వడం గమనార్హం. కరోనా కష్టకాలంలో ప్రజలపై పెనుభారం మోపుతూ ఇష్టం వచ్చిన ధరలకు రెమిడెసివిర్ ఇంజక్షన్లు అమ్మకున్న సంస్థలు కూడా అప్పటి అధికార పార్టీకి భారీగానే విరాళాలు అందించాయని తెలుస్తోంది. జవహర్ లాల్ నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు ను 30 సంవత్సరాలపాటు లీజుకు తీసు కున్న ఆర్బీఐ ఇన్ ఫ్రా కంపెనీ రూ. 25 కోట్ల రూపాయలను విరాళంగా అందించింది. ఇవన్నీ చూస్తుంటే భారీ ఎత్తున క్విడ్ ప్రోకో జరిగిం దా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది.

**ఎన్నికల వేళ డబ్బుల వరద**

ప్రతి ఎన్నికల సమయంలో గులాబీ పార్టీకి నిధులు వరదలా వచ్చాయి. ఇవన్నీ బాండ్ల రూపంలో వచ్చినవే. 2018 నుంచి 2023 వరకు మూడు ఉప ఎన్నికలు జరిగాయి. 2021లో దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రాంలింగారెడ్డి మరణంలో అక్కడ ఉప ఎన్నిక వచ్చింది. అదే ఏడాది ఈటల రాజీనామాతో హుజూరాబాద్ లో ఉప ఎన్నిక జరిగింది ఈ రెండు ఉప ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో 85 కోట్ల రూపాయలు రావడం గమనార్హం. 2022లో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ కూడా ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ సమయంలో బీఆర్ఎస్ పార్టీకి రూ. 92 కోట్లు విరాళంగా వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో 881 కోట్ల రూపాయలు అధికార పార్టీకి విరాళంగా వచ్చాయి.

## పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు నేడు ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెంచలకోనను సందర్శించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో పెంచలకోన చేరుకున్న చంద్రబాబు... ఇక్కడి శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దీనిపై చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. అడవులు, కొండల మధ్య కొలువైన స్వామివారి దర్శనం ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. ప్రజల కోసం పోరాడే శక్తిని, పనిచేసే సామర్థ్యాన్ని ఇవ్వాలని స్వామి వారిని వేడుకున్నానని చంద్రబాబు వెల్లడించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి, ప్రజలకు అంతా మంచి జరగాలని స్వామి వారిని ప్రార్థించానని వివరించారు.

## కేజ్రీవాల్ అరెస్ట్ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌పై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం స్పందించారు. కేజ్రీవాల్ అరెస్ట్ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు అన్నారు. ప్రతిపక్షాలు లేకుండా చేయాలనే ఏకైక లక్ష్యంతో బీజేపీ పని చేస్తోందని విమర్శించారు. ఇందుకు మొన్న హేమంత్ సోరెన్, నిన్న కవిత, నేడు కేజ్రీవాల్ అరెస్టులు ఇందుకు నిదర్శనం అన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ సహా దర్యాప్తు సంస్థలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా పరిణమిస్తున్న కేంద్రం చర్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోందన్నాట్కరు. కేజ్రీవాల్ అరెస్ట్ రాజకీయ ప్రేరేపితమైన అరెస్ట్ అని... అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని, అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మరో ఇద్దరు ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ తన అభ్యర్థులను ఖరారు చేసే పనిలో ఉంది. ఇప్పటికే 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. తాజాగా మరో రెండు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఇందులో కీలకమైన మెదక్ స్థానం నుంచి ఎమ్మెల్సీగా ఉన్న మాజీ ఐఏఎస్ అధికారి వెంకట్రామి రెడ్డిని ఖరారు చేశారు. ఇక నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఇటీవలే బీఎస్పీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు అవకాశం ఇచ్చింది. రాష్ట్రంలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలు ఉండగా ఇప్పటి వరకు బీఆర్ఎస్ 13 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన నాలుగు స్థానాలకు కూడా త్వరలోనే అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉంది. ఇందులో కీలకమైన నల్గొండ, భువనగిరి ఎంపీ స్థానాలు ఉన్నాయి. ఈ రెండు స్థానాల నుంచి పలువురు నేతలు టికెట్లు ఆశిస్తున్నట్లు సమాచారం.

**ఇప్పటి వరకు బీఆర్ఎస్ ప్రకటించిన ఎంపీ అభ్యర్థుల జాబితా**

చేవెళ్ల –కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాబాద్, వరంగల్ (ఎస్సీ )–డాక్టర్ కడియం కావ్య, మల్కాజ్ గిరి – రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ – ఆత్రం సక్కు, జహీరాబాద్ –గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ – బాజిరెడ్డి గోవర్ధన్, కరీంనగర్ – బోయినపల్లి వినోద్ కుమార్

పెద్దపల్లి(ఎస్సీ) – కొప్పుల ఈశ్వర్, మహబూబ్ నగర్ – మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం –నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్(ఎస్టీ)– మాలోత్ కవిత, మెదక్ – వెంకట్రామిరెడ్డి

నాగర్ కర్నూలు – ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

## పిఠాపురం నుంచే ప్రచారానికి శ్రీకారం చుట్టాలని పవన్ కల్యాణ్ నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

పవన్ కల్యాణ్... పిఠాపురం కేంద్రంగానే రాష్ట్ర స్థాయిలో ప్రచారాన్ని పర్యవేక్షించనున్నారు. ఇక్కడి నుంచే ఇతర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారానికి రాకపోకలు సాగించనున్నారు. కాగా, పిఠాపురం నుంచి జనసేన ఎన్నికల సమరశంఖం పూరిస్తుందని, ఆ శంఖారావం రాష్ట్రమంతా వినిపించాలని పవన్ కల్యాణ్ నేతలకు నిర్దేశించారు. ఇవి రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు అని, కచ్చితంగా విజయం మనదే అని ధీమా వ్యక్తం చేశారు.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు 6 రోజుల పాటు ఈడీ కస్టడీ విధించిన కోర్టు

ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను రౌస్ అవెన్యూ కోర్టు 6 రోజుల ఈడీ కస్టడీకి అప్పగించింది. ఈ నెల 28వ తేదీ వరకు కేజ్రీవాల్‌ను ఈడీ విచారించనుంది. ఢిల్లీ మద్యం కేసులో ఈడీ ఆయనను నిన్న సాయంత్రం రెండు గంటల పాటు విచారించింది. అనంతరం రాత్రి అరెస్ట్ చేసింది. ఈడీ ఆయనను పది రోజుల పాటు కస్టడీకి అడిగింది. ఇరువైపుల వాదనలు విన్న అనంతరం ఆరు రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించింది. అరవింద్ కేజ్రీవాల్ తరఫు న్యాయవాది మదన్ లాల్ మాట్లాడుతూ... కేజ్రీవాల్‌ను ఈడీ పది రోజుల కస్టడీకి అడిగిందని, అన్ని కోణాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఆరు రోజుల కస్టోడియల్ రిమాండ్‌కు ఇచ్చిందన్నారు. ఢిల్లీ మంత్రి అతిషి మాట్లాడుతూ... ఈడీ అండతో ఎన్నికల్లో బీజేపీ పోటీ చేయాలనుకుంటోందని మండిపడ్డారు. మద్యం కేసుకు సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ నేతలపై ఈడీ ఇప్పటి వరకు ఎలాంటి ఆధారాలను గుర్తించలేదన్నారు. ఈ రోజు దేశ చరిత్రలోనే చీకటి రోజు అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యం హత్య జరిగిందని... దీనిని దేశ ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు.

# నూతన దుప్పెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా బొమ్మగాని మారయ్య గౌడ్ ఎన్నిక.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చు 22.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుప్పేల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షులుగా బొమ్మగాని మారయ్య గౌడ్ ను గ్రామంలోనూ 116 మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని ఎన్నుకోవడం జరిగింది.

అధ్యక్షులు బొమ్మగాని మారయ్య ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ. నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు మరియు మండల పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఒక నియంత పాలనగా వ్యవహరిస్తున్నారని పార్టీని నష్టపరుస్తున్నారని పార్టీ కార్యకలాపాలు కార్యకర్తలకు చెప్పడం లేదని. ప్రోటోకాల్ పాటించడం లేదని అందుకే ఆయన ప్రాథమిక సభ్యత్వాన్ని 116 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మండల పార్టీకి చెప్పి రద్దు చేయించినామని అన్నారు ప్రెస్ మీట్ లో ఈ విషయం తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ స్వామి దాసు కన్నబోయిన శంకరయ్య వల్లపు శ్రీనివాస్ యాదవ్ బాలగోని మల్లయ్య గౌడ్. బాసవాడ బిక్షపతి మారగోని సత్యనారాయణ యాస నవీన్ రెడ్డి పులగుర్ల మల్లారెడ్డి ఎల్లంకి చంద్రయ్య ఎర్ర పెద్ద యాదయ్య పాల్గొన్నారు.

# పోతన్ శెట్టిపల్లి వృద్ధుడు అదృశ్యం

సి కే న్యూస్ చేగుంట ప్రతినిధి( కొండి శ్రీనివాస్) మార్చ్ 22



చేగుంట మండల్ పోతాన్ శెట్టిపల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు బక్క భిక్షపతి కనబడుటలేదు అని ఎస్సై బాలరాజు తెలిపారు బిక్షపతి వయసు సుమారు 70 సంవత్సరాలు ఉంటారు
ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం 12 గంటల సమయం గల మధ్యలో కనబడుటలేదని వృద్ధుని కుమారుడు యాదగిరి ఫిర్యాదు చేయడం జరిగింది

# శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి గోటి తరంబ్రాలు వలుస్తున్న రామ భక్తులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాక సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయంలో భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం నకు ధర్మ జాగరణ సమితి, సాకేతపురి ఆంజనేయ స్వామి సేవా సమితి వారి ఆధ్వర్యంలో వడ్లను గోటితో వలసి గోటి తలంబ్రాలు తయారు చేస్తున్న రామ భక్తులు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ సాకేతపురి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గత ఎనిమిది సంవత్సరాల నుండి శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణమునకు గోటితో తలంబ్రాలు తయారు చేసి హెూలీ పండుగ రోజున సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయం నుండి గోటి తరంబ్రాలను ఇరుముడి కట్టుకొని తలపై పెట్టుకుని పాదయాత్రగా భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి సన్నిధిలో సమర్పించడం జరుగుతుందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా గత నెల 15 రోజుల నుండి ఇక్కడ గోటి తరంబ్రాలు వలుస్తున్నామని ఈ గోటి తరంబ్రాలు వలవడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని ఆ స్వామి వారు మాకు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నామని భక్తులు తెలిపారు

# రాయపూడి కళ్యాణ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే తెల్లం




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,దుమ్ముగూడెం మండలం రేగుబల్లి గ్రామంలో రాయపూడి ఏసు రత్నం కుమారుడు రాయపూడి కళ్యాణ్ రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందినరు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం ఇచ్చాన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తెల్లం సీతమ్మ, భద్రాచలం మండల అధ్యక్షులు అరికెల తిరుపతరావు, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నెం సత్య నారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, ఎండి నవాబ్, డీసీసీ డైరెక్టర్ కాలవ పూర్ణయ్య, ప్రచార కమిటీ అధ్యక్షులు దామర్ల శ్రీనివాసులు, రాయపూడి అనిల్ పోడియం సుబ్బారావు, యూత్ అధ్యక్షులు గాడి విజయ్, ఉపాధ్యక్షులు పుల్లగిరి నాగేంద్ర, గాడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు...

# సీనియర్ వైద్యులు డా” పల్నాటి తిరుపతిరావు మృతి.

- సిపిఐ ,సిపిఎం ఘన నివాళి
- సందర్శించి సంతాపం తెలిపిన సిపిఎం జిల్లా కార్యదర్శి కనకయ్య ,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మరియు జిల్లా నాయకులు. పట్టణ పుర ప్రముఖులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,మణుగూరు పట్టణ సీనియర్ వైద్యులు డా”పల్నాటి తిరుపతిరావు గత కొన్ని రోజులుగా బ్రెయిన్ స్ట్రోక్ తో హైదరాబాద్ ఎ ఐ జి హాస్పిటల్లో చికిత్స తీసుకుంటూ నిన్న సాయంత్రం గురువారం చనిపోయారు.
తెల్లవారుజామున స్వగృహమైన మణుగూరుకు తీసుకుని వచ్చారు. వామపక్ష భావాలు కలిగినటు వంటి డాక్టర్ తిరుపతిరావుకి సిపిఎం పార్టీ సానుభూతి పరులుగా, పార్టీగా ఉన్నారు.
విషయం తెలియగానే సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య , నెల్లూరి నాగేశ్వర రావు మరియు సిపిఐ, సిపిఎం పార్టీ జిల్లా, మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.
కుటుంబ సభ్యులను ఓదార్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళ సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు మండలం పట్టణ కార్యదర్శి లు దుర్గ్యాల సుధాకర్,జంగం మోహన్ రావు, ఏఐటియుసి మణుగూరు మండలం కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, సిపిఐ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు ఎస్ కే సర్వర్, మంగి వీరయ్య, కొత్తపల్లి సీతారాములు, ఎస్వి నాయుడు, తోట రమేష్, ఆదర్ల రాములు, సోందే కుటుంబరావు తదిత రులు పాల్గొన్నారు..



# ఆన్లైన్ బుకింగ్ ద్వారా ఇసుక విక్రయాలు.

- బూర్గంపహాడ్ ఇసుక రీచ్ ప్రారంభం.
- బూర్గంపాడు తహసీల్దార్ ముజాహీద్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,బూర్గంపాడు ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ ద్వారా ఇసుక విక్రయాలు నిర్వహించనున్నట్లు బూర్గంపాడు మండల తహసీల్దార్ ముజాహీద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో మన ఇసుక మన వాహనం ద్వారా ఇసుక ఆన్లైన్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇసుక పాలసీ విధానం వల్ల ఇసుక ఇక నుంచి చౌర ధరకు ఇసుక లభించనున్నట్లు పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా ఇసుక విక్రయాలు నిర్వహించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వార ఆధునాతన సాఫ్ట్వేర్ను రూపొదించి నట్లు తెలిపారు. ప్రస్తుతం బూర్గం పహాడ్ లో ఇసుక రీచ్ ద్వారా ఇసుక లభ్యమవుతుందని తెలిపారు. బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇసుక రీచ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అయా రీచ్లలో ఇసుక రవాణా చేసేందుకు అవకాశం ఉందన్నారు. నిర్దేశించిన సమయంలో కాకుండా ఇతర సమయాల లో ఇసుక రవాణా చేసేందుకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇసుక రీచ్ల వద్ద ప్రభుత్వం నుంచి ఉద్యోగుల ను ఉంచనున్నట్లు తెలిపారు. శ్యాండ్ టాక్స్ విధానం లో ఎక్కడి నుంచైనా ఇసుక తరలించేందుకు ట్రాక్టర్ యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రం మే అవకాశం ఉంటుందని, ఇసుక కావాలని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తికి, ట్రాక్టర్ యజమానికి, డ్రైవర్ సెల్కు మేసేజ్ చేరడంతో పాటు ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ జీపీఆర్ఎస్ విధానాన్ని అనుసంధానం చేయడం ద్వార ఇసుక రవాణ చేసే ట్రాక్టర్ ఎక్కడ ఉందో స్పష్టంగా తెలుసుకునేందుకు విలు ఉంటుందని అన్నారు. ఇసుక రవాణాకు సంబంధించి చెల్లింపులు ఆన్లైన్ విధానం ద్వారానే జరుగుతాయని, నేరుగా చెల్లింపులు లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితి సెక్రటరీ సమ్మయా ,ఆర్ ఐ లు ముత్తయ్య నర్సింహారావు, ఎస్ఆర్వో యోగందర్, గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# క్యాంప్ కార్యాలయానికి బోర్డు మార్చిన భద్రాచలం ఎమ్మెల్యే.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరిక దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుంది. కాగా భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసిఆర్ ఉన్న బోర్డును తొలగించి, అతను ఒక్కడే ఉన్న ఫోటో ఫ్లెక్సీ బోర్డును అమర్చారు. బోర్డు మార్పుతో పార్టీ చేరిక ఖరారు అయినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే వెంకట్రావు సీఎం రేవంత్ రెడ్డిని రెండుసార్లు కలిశారు.

# డా” తిరుపతిరావు భౌతిక దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,మణుగూరు మండల సుపరిచితులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ పల్నాటి తిరుపతిరావు అకాల మరణానికి చింతిస్తూ వారి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పిచ్చి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపిన.... నియోజకవర్గ కో- ఆర్డినేటర్ కాటబోయిన నాగ్రేశ్వ రావు, మండల ప్రెసిడెంట్ పీరినాకి నవీన్ , టౌన్ ప్రెసిడెంట్ శివ సైదులు,సీనియర్ నాయకులు కూచుపూడి బాబు,బీరం సుధాకర్ రెడ్డి, పాతూరి వెంకన్న,కటుకూరి శ్రీనివాస్,ఎస్ కే మెహబూబ్ పాషా దొడ్డపనేని మధు కుమార్, , కోడి అశోక్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కెరీర్ గైడెన్స్ పై ఇంజనీరింగ్ విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహన సదస్సు.






సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.
మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో కెరీర్ గైడెన్స్ పై అన్ని ఇంజనీరింగ్ బ్రాంచీలు, డిప్లొమా, యం బి ఏ విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహన సదస్సు ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణా రావు హైదరాబాద్ చే నిర్వహించటం జరిగింది. కెరీర్ గైడెన్స్ అనేది విద్యార్థినీ,విద్యార్థులకు కెరీర్ ఎంపికలను గుర్తించడానికి అవసరమైన జ్ఞానం, సమాచారం, నైపుణ్యాలు, అనుభవాన్ని పొందడంలో సహాయపడటానికి కెరీర్ నిర్ణయం తీసుకునేలా వారికి ఇచ్చే మార్గదర్శకత్వం.ఈ కెరీర్ గైడెన్స్ వారి సామాజిక, ఆర్థిక మరియు మానసిక శ్రేయస్సు అంతటా ఫలితమిస్తుంది. జ్ఞానం,నైపుణ్యాలు మరియు సామర్థ్యాలను విస్తరించడం కోసం తీసుకునే నిర్ణయం నైపుణ్యాలను మెరుగుపరచడం ఆత్మగౌరవం మరియు ప్రేరణను పెంచడం, విద్యార్థినీ,విద్యార్థుల మధ్య ప్రభావాన్ని నిర్మించడం, కెరీర్ అవకాశాలను పెంచుకోవడం, ఉపాధి సామర్థ్యం మరియు అవకాశాలను మెరుగుపరచడం, సమర్థవంతమైన ఉద్యోగ నియామకాన్ని ప్రోత్సహించడం, యజమాని సంబంధాలను బలోపేతం చేయడం,ఇది సమాచారంతో కూడిన విద్యా మరియు వృత్తిపరమైన ఎంపికలను రూపొందించడంలో మరియు అమలు చేయడంలో విద్యార్థినీ,విద్యార్థులకు సహాయం చేయడానికి రూపొందించబడిన సమగ్రమైన అభివృద్ధి కార్యక్రమం అన్నారు.
లను బలోపేతం చేస్తుంది. అకడమిక్ మరియు వృత్తి విద్యను ఏకీకృతం చేసే విద్య మరియు శిక్షణా వ్యవస్థలో పాల్గొనడానికి కౌన్సెలర్లకు అవకాశాలు ఉన్నాయి.విద్యను వ్యక్తీకరించడం ద్వారా తదుపరి విద్యలో వ్యక్తులు ఎక్కువ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి,నిబద్ధతను పునరుద్ధరించడానికి ప్రోగ్రామ్ ఫలితాలు ప్రోత్సహించడానికి మరియు అభివృద్ధికి ప్రతిస్పందించడానికి దోహద పడతాయని చెప్పారు.
ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కళాశాల సెక్రటరీ%ద%కరెస్పాండంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి డాక్టర్:పూటుకూరి.శేషారత్నకుమారి ,అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగ మురళీధర్



సి కె న్యూస్ గూడూరు ప్రతినిధి:తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మన్నెమాల గ్రామానికి చెందిన వైసిపి యువ నాయకులు కార్తీక్ వివాహావేడుకలు నాయుడుపేటలోని కేకే ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఈ వివాహ కార్యక్రమానికి గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగ మురళీధర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి. సోషల్ మీడియా కన్వీనర్ దువ్వూరు లోకేష్ రెడ్డి, కృష్ణ మనోహర్ రెడ్డి,అశ్విన్ రెడ్డి,రాజేష్ రెడ్డి,జగదీష్ రెడ్డి,అనీల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా శాలివాన చక్రవర్తి జయంతి

- షాద్ నగర్ అధ్యక్షుడు నడిగూడ శ్రీశైలం ఆధ్వర్యంలో
- అధిక సంఖ్యలో పాల్గొన్న సంఘ సభ్యులు

శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం : మార్చి 22 (సి కె న్యూస్)
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో గల కుమ్మరి సంఘం ఆరాధ దైవమైన శాలివాహన చక్రవర్తి జయంతి సందర్భంగా చిత్రపటానికి షాద్ నగర్ కుమ్మరి సంఘం అధ్యక్షులు నడి కూడా శ్రీశైలం ఆధ్వర్యంలో పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కుమ్మర సంఘం సభ్యులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# పికేఓసిలో 6.4 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల వీల్ లోడర్ ఆవిష్కరణ..

డైరెక్టర్(పీ, పి) జి వేంకటేశ్వర రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 22,**సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో పి కే ఓ సి - %××% నందు రూ.4 కోట్ల 48 లక్షల 90 వెల 96 విలువ గల 6.4 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల అత్యాధునిక వీల్ లోడర్ ను డైరెక్టర్ (పి,పి) జి వెంకటేశ్వర రెడ్డి మరియు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ శుక్రవారం నాడు శాస్త్రోత్తంగా జరిగిన పూజ కార్యక్రమం అనంతరం ఆవిష్కరించారు.

ఈ లోడర్ ను ప్రారంభించిన అనంతరం డైరెక్టర్ (పి, పి ) జి వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ... మణుగూరు ఏరియా నుండి ఏటా పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి శ్రామిక శక్తితో పాటు యాంత్రిక శక్తి కూడా ఎంతో అవసరం కాబట్టి ఏరియా నుండి అధికోత్పత్తి కి అవసరమైన అన్నీ రకాల వనరులను యాజమాన్యం వెనువెంటనే ఆమోదం తెలుపుతుంది. అందులో భాగంగనే పికేఓసి 11 లో లోడర్ సౌకర్యాలను సద్వినియోగ పర్చుకుంటూ ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 119.5 లక్షల టన్నుల టార్గెట్ ను చేరుకోవడమే కాక 2024-25 సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించేందుకు ఓన్-2 గని కార్మికులు, అధికారులు, యూనియన్ నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు చక్కని సమన్వయంతో, ఇదే స్ఫూర్తితో పని చేస్తూ రికార్డ్ స్థాయిలో బొగ్గు ఉత్పత్తి సాధించడం ద్వారా మణుగూరు ఏరియా స్థాయిని పెందాలని డైరెక్టర్( పి,పి) జి వేంకటేశ్వర రెడ్డి ఆకాంక్షించారు.

అనంతరం ఓసీ-4 గనిలో కంటిన్యూయస్ మైనర్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు . అందుకు అనుగుణంగా ఓబి లక్ష్యాలను పంచి బొగ్గు ఉత్పత్తి చేయాలని, అలాగే వాయు కాలుష్య నివారణకు ధూమ్ము, ధూళి నియంత్రణకు తప్పనిసరిగా అనునిత్యం పూర్తి స్థాయిలో డస్ట్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని ఎం /ఎస్ దుర్గా ఆఫ్ లోడింగ్ యాజమాన్యం వారికి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఎం నర్సీ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారి పికేఓసి టి లక్ష్మీపతి గౌడ్, ఏఐటి యూ సి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ , ఐ ఎన్ టి యూ సి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణం రాజు, ప్రాజెక్ట్ మేనేజర్ రాంబాబు, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరభద్రుడు, ఓసీ-4 మేనేజర్ జి రమణ రెడ్డి, ఓసీ-4 సేఫ్టీ ఆఫీసర్ లింగ బాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబీరుద్దీన్, సర్వే అధికారి చిట్టా శ్రీనివాస్, ఇతర అధికారులు, కార్మికులు మరియు కోమట్సు మరియు ఎం/ఎస్ దుర్గా ఆఫ్ లోడింగ్ కంపెనీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీటీసీ బరిలో యువ నాయకుడు గద్దల రమేష్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 22,**కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలంలో కాంగ్రెస్ పార్టీకి మండల నాయకులందరికీ ముఖ్య నేతగా వ్యవహరించి ప్రతి ఒక్కరిని ఏకతాటిగా నడిపించి మండలంలో కాంగ్రెస్ పార్టీని బలపరిచి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా,కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఘనత గద్దల రమేష్ కే దక్కింది,కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమము లో మండలంలోని కీలక పాత్ర పోషించి పాల్వంచలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయించిన నాయకుడు ,ఒక్క పార్టీ కార్యక్రమాలు కాకుండా అనేక సేవా కార్యక్రమాలు కూడా చేసి పాల్వంచ పట్టణ, మండల నాయకులు మన్ననలు పొందిన నాయకుడు అతను ఎవరో కాదు మన పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, దంతెల బోరుమాజీ సర్పంచ్ గద్దల రమేష్ పాల్వంచ ప్రజానీకం అందరూ కూడా ఈ సారి జరిగే ఎన్నికల్లో జెడ్పీటీసీ అభ్యర్థిగా గద్దల రమేష్ నిలబడాలని కోరుకుంటున్నారు,నిగర్వి,నిస్వార్థపరుడు,సేవతత్పరుడు,పేదల పక్షాన పోరాడి నిలబడే నాయకుడు, పట్టెడు అన్నం ఉంటే చాలు పదిమందికి పంచాలి అనే మంచి గుణం ఉన్న నాయకుడు కేవలం గద్దల రమేష్ మాత్రమే పాల్వంచ లో అందరికీ మంచి సుపరిచితుడు ఎవరితో అయినా కలిసిపోయే మనస్తత్వం పేద ప్రజలకు ఏటువంటి అన్యాయం జరిగిన ముందు ఉంటారు అనే నమ్మకం ఇక్కడ ప్రజలందరిలో బలంగా ఉంది కాంగ్రెస్ పార్టీ కోసం మొదటి నుండి కష్టపడి పనిచేసాడు,మంచి విజన్ ఉన్న నాయకుడు ఈ సారి జరగబోవు ఎన్నికల్లో పాల్వంచ జెడ్పీటీసీ అభ్యర్థిగా ఖచ్చితంగా రమేష్ బరిలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బదిలీపై వెళుతున్న సింగరేణి సివిల్ ఇంజనీర్ రాజేంద్రప్రసాద్ సేవలు ప్రశంసనీయం.

- ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 22,**సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో వీడ్కోలు సభ బౌద్ధ ప్రతిమను జ్ఞాపికగా అందించిన ఏ. మంగీలాల్ టీం ఏరియా సింగరేణి సివిల్ డి వై ఎస్ సి గా ఐదు సంవత్సరాలకు పైగా సంస్థకు సేవలందించి రామగుండం 3 కి బదిలీపై వెళ్తున్న రాజేంద్రప్రసాద్ సేవలు ప్రశంసనీయమని ఏరియా ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు అన్నారు, ఏరియా సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో రాజేంద్రప్రసాద్ వీడ్కోలు సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగపర్వంలో బదిలీలు మజిలీలు సర్వసాధారణ మేనని ఏరియాలో అత్యంత ముఖ్యమైన సింగరేణి రైల్వే ట్రాక్ నిర్వహణ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా నాణ్యత, రక్షణ పరంగా సమర్థవంతమైన సివిల్ ఇంజనీర్ గా బాధ్యతలు నిర్వహించడమే కాకుండా సింగరేణి సివిల్ ఉద్యోగుల తో పాటు కాంట్రాక్ట్ కార్మికులతో కార్మిక సంఘాల నాయకులతో కూడా చక్కని పారిశ్రామిక మరియు మానవ సంబంధాలు కలిగిన అధికారిగా మంచి పేరు తెచ్చుకున్నారని మణుగూరు నుండి గోదావరిఖనికి వెళుతూ వెళుతూ మంచితనాన్ని మూటగట్టుకుని వెళుతున్న సివిల్ ఇంజనీర్ గా రాజేంద్రప్రసాద్ అందరి మన్ననలు పొందాలని ప్రశంసించారు,ఉద్యోగొన్నతి తో పాటు సింగరేణి సంస్థ పురోగతికి మరింత పాటుపడాలని ఆకాంక్షిస్తూ వీడ్కోలు చెప్పారు, సన్మాన గ్రహీత రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇక్కడికి బదిలీపై ఐదేళ్ల క్రితం రావడానికి ముందు మణుగూరు వస్తున్నాను అనే భావనతో వచ్చానని కానీ నేడు రామగుండం బదిలీపై వెళుతున్నప్పుడు మన ఊరు వదిలి వెళుతున్నాను అనే ఒకింత చిన్న బాధతో వెళ్తున్నానని తనకు అన్ని విధాలుగా సహకరించిన ఏరియా యాజమాన్యానికి సింగరేణి కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం సింగరేణి సివిల్ ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు ఆధ్వర్యంలో శాలువా జ్ఞాపకలతో ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో సివిల్ ఉద్యోగులు సిద్ధి రాముడు పాత్రుడు, నవీన్ కుమార్, ప్రవీణ్, భరత్, రవి వర్మ కాంట్రాక్టర్లు , మృగన్, సాయిబాబా, గ్యాస్ కృష్ణ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు ఎ.మంగీలాల్, కే గురుమూర్తి జి నాగేశ్వరరావు, కె.వి.రాజు, జి శ్రీనివాస్ కే నాగేశ్వరరావు,ఎం సాంబశివరావు ఈ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ ని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మర్యాదపూర్వకంగా కలిశారు. రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు.

# పేద విద్యార్థికి లైన్స్ క్లబ్ చేయూత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో మెకానికల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న తమ్మిశెట్టి గణేష్ ఫీజులు కట్టలేక చదువులు మానేసే పరిస్థితుల్లో లైన్స్ క్లబ్ ను ఆశ్రయించగా భద్రాచలం క్లబ్ స్పందించి వారి తల్లిదండ్రులకు 18,500/- లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం సభ్యుల సహకారంతో వారికి అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు భీమవరపు వెంకట రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో సంతోష కరదాయమని అన్నారు. విద్యార్థి మంచిగా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక రకాల బహుముఖ కార్యక్రమాల ను చేపడుతున్నామని చిరు వ్యాపారస్తులకు గొడుగులు అందించడంతో పాటు అనేక రకాల సేవ కార్యక్రమాలు లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం నిర్వహిస్తుందని గుర్తు చేశారు. భవిష్యత్తులో లైన్స్ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింతగా విస్తృత పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి జి భరత్ కుమార్ పి దేశప్ప పి సోమశేఖర్ భోగాల శ్రీనివాసరెడ్డి జివిస్ శంకర్రావు జి. భూపతి రావు ఎం సిద్ధారెడ్డి ఆంజనేయ రెడ్డి నేలపట్ల ప్రవీణ్ రెడ్డి రామ లింగేశ్వరరావు బాసినేని రామకృష్ణ ఉప్పాడ ప్రసాద్ రెడ్డి కడలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించి, కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలి - రేగ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చి 22,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో విలేకర్ల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలను 100రోజులలో పూర్తి చేస్తానని చెప్పి విఫలమైందనీ అన్నారు . ఆరు లో ఒకటి ఫ్రీ బస్ పెట్టి ప్రజలను కొట్టుకునే విధంగా ఉందని మహీలకు 2500 ఎటు పోయాయని, రైతు బంధు ఎటు పోయిందని, పింఛన్ 2000 ఎప్పుడూ పెంచుతారాని, వంద రోజులలో 6 గ్యారంటిలు ఇస్తానని మోసం చేసిందని అన్నారు . ఈ ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలించాలని ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని, లేదంటే ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీని చీర్చి చెండాడుతుందని , ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు హామీలను నెరవేర్చకుండా ఇంటికి వస్తే కర్రు కాల్చి వాత పెట్టమని వార్నింగ్ ఇచ్చాడు. ప్రజలు ఇకనైనా మేల్కొని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వచ్చే ఎంపీ ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీ ని గెలిపించి కాంగ్రెస్కు బుద్ధి చెబుతారని, హెచ్చరించారు . ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు శుక్రవారంను పురస్కరించుకొని అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయం లోని అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్ధ ప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు, దేవస్థాన కార్య నిర్వహణాధికారి జి.సుదర్శన్, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

**మార్చ్ 25 న దేవాలయంలో చండీహోమం.**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహోమం" మార్చ్ 25 సోమవారం రోజున జరుపబడును. ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516.00 చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెను. చండీ హోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడును. హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 9866923261 లేదా 6303408458 ల వారిని సంప్రదించగలరు.

# భద్రాచలం చెక్ పోస్ట్ వద్ద 16 లక్షలు విలువగల గంజాయి పట్టివేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం,ఆంధ్ర ,ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి భద్రాచలం మీదుగా హైదరాబాద్ కు తరలిస్తున్న గంజాయిని భద్రాచలం చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు.ఒక మహీంద్రా బొలెరో వాహనంలో సుమారు 32 ప్యాకెట్ల గంజాయిని తరలిస్తున్న నేపథ్యంలో అనుమానం వచ్చిన పోలీసులు వాహనం ఆపి తనికి చేయగా 66 కేజీల గంజాయి పట్టుబడింది. పట్టు బడిన గంజాయి విలువ సుమారు 16 లక్షల ఉండొచ్చని అంచనా గంజాయితో పాటు బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు. గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. ఎన్నికల్లో భాగంగా భద్రాచలంలోని సరిహద్దు ప్రాంతాల్లో నాలుగు వైపులా చెక్పోస్టులు ఏర్పాటు చేసి పోలీసులు ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేస్తున్నప్పటికీ గంజాయి రవాణా మాత్రం ఆగడం లేదు.

# జలం లేనిదే జీవం లేదు.



- విశ్వశాంతి లో ప్రపంచ జల దినోత్సవం.
- విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన, వకృత్వ పోటీల ద్వారా అవగాహన.

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** జీవించడానికి ప్రాణాధారం నీరు, ప్రతి నీటి చుక్క అమూల్యం,
నీరు ఒక పరిమితమైన వనరు. నీరు ఒక సామాజిక వనరు.
ప్రతి జీవి శరీరం 70 శాతం నీటితో నిండి ఉంటుంది. ప్రపంచ జనాభాలో 220 కోట్ల మందికి రక్షిత మంచినీరు అందడం లేదు. జనాభాలో సగం మంది నీటి ఎద్దడితో సతమతమవుతున్నారు. ప్రతి ఒక్కరికి రక్షిత మంచినీరు అందించడం మానవ హక్కు అంటూ విశ్వశాంతి విద్యార్థులు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ కార్యక్రమాల ద్వారా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రపంచ జల దినోత్సవం( మార్చి 22) పురష్కరించుకొని శుక్రవారం విశ్వశాంతి లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది.

నీటి ఆవశ్యకత గురించి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ..

ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచ వ్యాప్తంగా " మంచినీటి దినోత్సవం" జరుపుకుంటున్నాం.
మూడింట రెండు వంతుల భూమి నీటిలో ఉంది.
నీటి ఆవశ్యకతను నేటి తరానికి తెలిపేందుకు చిత్రలేఖనం, వ్యాసరచన, డిబేట్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు.

# మహిళలతో మమేకం- స్త్రీ శక్తి తో శచీ దేవి

**సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**ఒంగోలు శాసనసభ్యులు మరియు మాజీ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి సతీమణి శ్రీమతి. బాలినేని శచీదేవి మరియు బాలినేని ప్రణీత్ రెడ్డి సతీమణి శ్రీమతి బాలినేని శ్రీ కావ్య ఒంగోలు నగరంలోని 50 వ డివిజన్ నెహ్రూ కాలనీ లోని ( రామాలయం) దగ్గర నుండి మహిళలతో మమేకం- స్త్రీ శక్తితో శచీదేవి అనే కార్యక్రమం నిమిత్తంఈ రోజు విచ్చేయుచున్నారు. శనివారం ఈ కార్యక్రమానికి మన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు

# కిరణ్ మరణం ఆటో కార్మిక వర్గానికి తీరనిలోటు.

● ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,** ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు, ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వడ్లకొండ కిరణ్ అన్న మరణం కార్మిక వర్గానికి, ముఖ్యంగా ఆటో కార్మిక వర్గానికి తీరని లోటని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మణుగూరు లోని సురక్ష బస్టాండ్ ఆటో అడ్డాలో ఆటో కార్మికులు కిరణ్ అన్న మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి, జోహార్లు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ కిరణ్ అన్న అనేక కార్మిక ఉద్యమాలలో, ప్రజా ఉద్యమాల లో, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడు అన్నారు. ముఖ్యంగా ఆటోరంగ కార్మికుల సమస్యల పై నిరంతరం పోరాడుతూ హైదరాబాద్ ఆటోరంగ కార్మికులతో పాటు, రాష్ట్రవ్యాప్త ఆటో రంగ కార్మికులకు అండగా నిలిచాడు అన్నారు. హైదరాబాదులోని ప్రగతి నగర్ లో నివాసం ఉండే కిరణ్ అన్న సంవత్సర కాలం క్రితం క్యాన్సర్ బారిన పడి 21.3.2024 న మధ్యాహ్నం 3 గంటలకు అమరులయ్యారు అన్నాడు. కామ్రేడ్ కిరణ్ మృతి బాధాకరమన్నారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామ్రేడ్ కిరణ్ అన్న పేద, ధనిక వ్యత్యాసాలు ఉండకూడదని, సమ సమాజ నిర్మాణం కావాలని కలలు కన్నాడని, అందుకోసం జరిగే ఉద్యమాలలో తన చివరి శ్వాస వరకు పాల్గొన్నాడని అన్నారు. కామ్రేడ్ కిరణ్ అన్న ఆశయ సాధన కోసం కార్మికులంతా పోరాడాలన్నారు.

ఈ కార్యక్రమంలో నరసింహారావు, అప్పయ్య, రాములు, వెంకట్, అంజి, కిషోర్, ప్రసాద్, లక్ష్మణ్ , నాగరాజు, చారి తదితరులు పాల్గొన్నారు.

# బాలింతలకు మరియు గర్భిణీ స్త్రీ లకు చిరు ధాన్యాల పై అవగాహన కార్యక్రమము...





**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 22:**ఆలేరు మండలం బహదూర్ పేట్ అంగాన్ వాడి స్కూల్ లో పోషణ పక్వడా కార్యక్రమములో భాగంగా బాలింతలకు మరియు గర్భిణీ స్త్రీ లకు చిరుధాన్యాల పై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆలేరు ప్రాజెక్టు సూపర్వైజర్ ఉమారాణి మాట్లాడుతూ..చిరు ధాన్యాలను తినడం వల్ల కాల్షియం,ఐరన్,జింక్,ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్,విటమిన్-బి-6, బి-3,కెరోటిన్,లెసిథిన్ మొదలైన మూలకాలు ఉంటాయిని,రోగనిరోధక వ్యవస్థ బలపడుతుందని,అలాగే చిరుధాన్యాలు శరీరంలో ఉండే ఎసిడిటీని అంటే యాసిడ్ను తొలగిస్తుంది కావున ప్రతిఒక్కరు చిరుధాన్యాలకు సంబందించిన ఆహారము ప్రతీ రోజు తీసుకోవాలని అన్నారు.అనంతరం అంగన్వాడీ టీచర్ అన్నపూర్ణ మాట్లాడుతూ..నేడు ప్రపంచ జల దినత్సవం కావున ప్రతి ఒక్కరు నీరును పొదుపుగా వాడుకోవాలి లేకుంటే నీటి కొసం యుద్దాలు చేయవలసివస్తుంది అని నీరు యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమములో అంగన్వాడీ టీచర్ బాలమణి,ఆయా పుష్ప,తల్లులు,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం, కలవ లనాగారం గ్రామానికి చెందిన కన్నాయిగూడెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ భూక్య భాగ్యలక్ష్మి తమ్ముడు కేలోత్ శోభన్ (35) మరణించగా వారి అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోసిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్ ,మండల నాయకులు భూక్య అర్జున్ , భూక్య రాందాస్ , రాధాకృష్ణ, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# బదిలీపై వెళుతున్న సింగరేణి సివిల్ ఇంజనీర్ రాజేంద్ర ప్రసాద్ సేవలు ప్రశంసనీయం.

● ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో వీడ్కోలు సభ బౌద్ధ ప్రతిభను జ్ఞాపికగా అందించిన ఏ. మంగీలాల్ టీం ఏరియా సింగరేణి సివిల్ డి వై ఎస్ సి గా ఐదు సంవత్సరాలకు పైగా సంస్థకు సేవలందించి రామగుండం 3 కి బదిలీపై వెళ్తున్న రాజేంద్రప్రసాద్ సేవలు ప్రశంసనీయమని ఏరియా ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు అన్నారు, ఏరియా సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో రాజేంద్రప్రసాద్ గారి వీడ్కోలు సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగపర్వంలో బదిలీలు మజిలీలు సర్వసాధారణ మేనని ఏరియాలో అత్యంత ముఖ్యమైన సింగరేణి రైల్వే ట్రాక్ నిర్వహణ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా నాణ్యత, రక్షణ పరంగా సమర్థవంతమైన సివిల్ ఇంజనీర్ గా బాధ్యతలు నిర్వహించడమే కాకుండా సింగరేణి సివిల్ ఉద్యోగుల తో పాటు కాంట్రాక్ట్ కార్మికులతో కార్మిక సంఘాల నాయకులతో కూడా చక్కని పారిశ్రామిక మరియు మానవ సంబంధాలు కలిగిన అధికారిగా మంచి పేరు తెచ్చుకున్నారని మణుగూరు నుండి గోదావరి ఖనికి వెళుతూ వెళుతూ మంచితనాన్ని మూటగట్టుకుని వెళుతున్న సివిల్ ఇంజనీర్ గా రాజేంద్రప్రసాద్ అందరి మన్ననలు పొందాలని ప్రశంసించారు, ఉద్యోగొన్నతి తో పాటు సింగరేణి సంస్థ పురోగతికి మరింత పాటుపడాలని ఆకాంక్షిస్తూ వీడ్కోలు చెప్పారు, సన్మాన గ్రహీత రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇక్కడికి బదిలీపై ఐదేళ్ల క్రితం రావడానికి ముందు మణుగూరు వస్తున్నాను అనే భావనతో వచ్చానని కానీ నేడు రామగుండం బదిలీపై వెళ్తున్నప్పుడు మన ఊరు వదిలి వెళు తున్నాను అనే ఒకింత చిన్న బాధతో వెళ్తున్నానని తనకు అన్ని విధాలుగా సహకరించిన ఏరియా యాజమాన్యానికి సింగరేణి కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం సింగరేణి సివిల్ ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు ఆధ్వర్యంలో శాలువా జ్ఞాపకలతో ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో సివిల్ ఉద్యోగులు సిద్ధిరాముడు పాత్రుడు, నవీన్ కుమార్, ప్రవీణ్, భరత్, రవి వర్మ కాంట్రాక్టర్లు , మృగన్, సాయిబాబా, గ్యాస్ కృష్ణ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు ఎ.మంగీలాల్, కే గురుమూర్తి జి నాగేశ్వరరావు, కె.వి.రాజు, జి శ్రీనివాస్ కే నాగేశ్వరరావు,ఎం సాంబశివరావు ఈ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కమిటీ పక్షాన సిద్దులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**భద్రాచలం తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పాల్గొన్న భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ తిప్పన సిద్దులు తెలంగాణ ఉద్యమ రథసారథి తెలంగాణ జన సమితి పార్టీ చీఫ్ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వం లో పనిచేయడానికి టిజేస్ పార్టీలో కండువా కప్పుకున్న శుభ సందర్భంలో తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కమిటీ పక్షాన సిద్దులుని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ జిల్లా నాయకత్వాన్ని పరిచయం చేశారు ఈ సందర్భంగా తిప్పన సిద్దులు మాట్లాడుతూ తెలంగాణ జన సమితి పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన పార్టీ అని పార్టీ లక్ష్యసాధన ప్రగతి కోసం. జనం కోసం .అవినీతి అంతం కోసం. సామాజిక ప్రజా స్వామిక తెలంగాణ సాధన కోసం చిత్త శుద్ధిగా పోరాడిన పార్టీ అని ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వం లో పనిచేయడానికి ఎంతోమంది తెలంగాణ ఉద్యమ కారులు ముందుకు వస్తున్నారని భవిష్యత్తులో తెలంగాణ జన సమితి పార్టీని నియోజకవర్గాలలో మండలాలలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసి ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి బరగడ దేవదానం పగడాల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ జన సమితి పార్టీ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ సాధన కోసం నిరుద్యోగుల విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సమాజంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా తెలంగాణ జన సమితి పార్టీ ముందుండి పనిచేస్తుందని జన సమితి పార్టీలో మేధావులు ఉద్యమకారులు అన్ని వర్గాల ప్రజలు పార్టీ ఆదరించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు భద్రాచలం పట్టణ పుర ప్రముఖులు తిప్పన సిద్దులుకి వారు స్వాగతం పలికి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్కే నభి సాహెబ్ బూర్గంపాడు మండల అధ్యక్షులు మూల నాగిరెడ్డి పుల్లయ్య రవి రఘు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా పక్కీరు శ్రీనివాస్ రెడ్డి



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) మార్చి 22** బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన పక్కీరు శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ శుక్రవారం నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా పక్కీరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన తోట మల్లేశ్వరరావు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 22,**కొత్తగూడెం బార్ 2024- 25 కు ఎన్నికలకు గాను జరిగిన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా తోట మల్లేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సి ఆర్ రెడ్డి కాలేజీలో లా విద్యను అభ్యసించారు. 1995లో తన గురువు సీనియర్ న్యాయవాది జీవి ప్రసాద్ వద్ద జూనియర్ న్యాయవాదుల ప్రాక్టీస్ ప్రారంభించారు. 29 సంవత్సరాలుగా సుదీర్ఘ అనుభవంతో పలుమార్లు బార్ ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా ,అలాగే ఐ ఏ ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలో ఉన్నారు. నేడు మరల 2024- 25 కి ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడ పట్ల పలువురు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయ వాదులు, ఐ ఏ ఎల్ జిల్లా బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు. నేడు జరిగిన నామినేషన్ల ఉపసంహరణల్లో భాగంగా తమ సమీప ప్రత్యర్థులు నామినేషన్ లు ఉపసపరిచి పోవడంతో ఉపాధ్యక్షులుగా తోట మల్లేశ్వరరావు , జాయింట్ సెక్రటరీగా %౦% ప్రవీణ్ కుమార్, , ట్రెజరర్ గా కరుణాకర్, క్రీడలు సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా దూదిపాల రవికుమార్ ,,లైబ్రేరియన్ సెక్రటరీగా ఎం డి సాధిక్ పాషా, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి గణేష్ బాబు ప్రకటించారు .ఈనెల 28న జరిగే బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నామినేషన్ల ఉపసంహరణ అంతరం లక్కినేని సత్యనారాయణ, అనుబ్రోలు రాంప్రసాదరావు, ఎన్ వి రాజేష్, టి శ్రీమన్నారాయణ రెడ్డి అధ్యక్షులుగాను, ప్రధాన కార్యదర్శులుగా ఎం ఎస్ ఆర్ రవిచంద్ర ,టి శ్రీనివాసరావులు , మహిళా ప్రతినిధులుగా ఎన్ ప్రతిభ ,ఎండి షహనాజ్ పర్వీన్ పోటీలో నిలిచారు.

# రాజపేటలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం





**సి కే న్యూస్ రాజాపేట (మహామ్మద్ జహంగీర్) మార్చి 22** జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృదుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యకలాపాలు భాగంగా బేటి జన్మోత్సవం సందర్భాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా సాధికారత బృందం ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిని సత్కరించడం ద్వారా బాలింతలకు పుట్టిన ఆడబిడ్డలకు చీరలు , ఫ్రాకులు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం రాజాపేట మండలం నెమిల అంగన్‌వాడీ కేంద్రం - 1 లో జరిగింది. దినిలో పోషన్ పక్వాడ మాసం కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట సెక్టార్ సూపర్‌వైజర్ రమణకుమారి , జిల్లా మహిళా సాధికారత కేంద్రం హర్ష, నికిత, మనీషా , సుమలత , అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆడబిడ్డ తల్లి , పాప , అమ్మ , అత్తగారు పాల్గొన్నారు. చల్లూరు, నర్సాపురం గ్రామాల్లో పోషన్ పక్వాడ సమావేశాలు నిర్వహించి పోషకాహారం పై తల్లులకు అంగన్వాడీ టీచర్లు బాలమని ,మంజుల ,పెంటమ్మ అవగాహన కల్పించారు. అంగన్వాడి టీచర్ పద్మ తో పాటు శోభ రాణి విజయలక్ష్మి తల్లులు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# 11 రోజుల తర్వాత మొదలైన శ్రీ స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం,అర్జిత సేవలు...



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 22:**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో శుక్రవారం శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.ఈనెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు 11 రోజులపాటు శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణోత్సవం ఇతర ఆర్జిత సేవలు నిలిపివేయడం వల్ల శుక్రవారం మొదలైన కళ్యాణోత్సవానికి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనాధ విద్యార్థులు ఉన్నత చదువులకై ఆర్థిక చేయూత అందించిన.... యువ వ్యాపారవేత్తలు

- ఉన్నత చదువులకై లక్ష రూపాయల ఆర్థిక సాయం 1- కెమ్ టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండి. సీఈవో. డాక్టర్ శివప్రసాద్ కస్తూరి



సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 22 :భువనగిరి యాదాద్రి జిల్లా,బొమ్మలరామారం మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ లో చదువుతున్న నిరుపేద అనాధ విద్యార్థులైన దిరావత్ నితిన్ పదవ తరగతి ,రామావత్ గౌతమి పదవ తరగతి రమావత్ చరణ్ 9 వ తరగతి, దేవి ఆరవ తరగతి లకు ఉన్నత చదువులకు మరియు ఆర్థిక అవసరాల కొరకు 1– కెమ్ టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండి మరియు సీఈవో డాక్టర్ శివప్రసాద్ కస్తూరి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేర్చుకో సంపాదించు సేవ చేయు అనే నినాదంతో సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో మరియు కళాశాలలో చదివే విద్యార్థులకు ప్రేరణ క్లాసులు నిర్వహించడం, ఆర్థిక సహాయం చేయడం, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ వంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శివప్రసాద్ తెలిపారు అంతేకాకుండా ఈ సంవత్సరం ఉపాధ్యాయుడు కోట నవీన్ సహకారంతో మోడల్ స్కూల్లో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం, నేషనల్ ఇంగ్లీష్ దినోత్సవం ,మాతృభాషా దినోత్సవం, జాతీయ గణిత దినోత్సవం, వంటి కార్యక్రమాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ శ్రీధర్ వైద్యం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థినీ ,విద్యార్థులు కష్టపడి ఇష్టంగా ఓపికగా చదివితేనే అన్ని రంగాలలో విజయం సాధించవచ్చు అని కథ ఆధారిత ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ రెడ్డి, ఉట్కూరి డాక్టర్ సతీష్ గడ్డం, జగన్మోహన్రావు, పాఠశాల ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయులు కోట నవీన్ కుమార్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు ఈ సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 10 బై 10 సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తామని డాక్టర్ శివప్రసాద్ కస్తూరి ప్రకటించారు. ఈ సమావేశం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అంబటి శోభారాణి ఉపాధ్యాయులు కోట నవీన్ కుమార్ దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 22,
యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మోడీ ప్రభుత్వం ఇండియన్ యూత్ కాంగ్రెస్/ఎన్ ఎస్ యు ఐ మరియు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ( ఏఐసీసీ ) యొక్క అన్ని బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేసి నందుకు గాను ఈ నిరసన కార్యక్రమం తెలియజేశారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ కక్ష సాధింపు చర్యగానే ఇలాంటి కార్యక్రమాలు చేస్తుందని తెలియజేస్తూ యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కు వివిధ రూపాల్లో వచ్చిన విరాళాలను ఈ రకంగా స్తంభింపజేయడం పూర్తిగా చట్ట విరుద్ధమని తక్షణమే వీటిని రిలీజ్ చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు...
ఈ కార్యక్రమంలో భద్రాది కొత్తగూడం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ కుమార్, కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, పాల్వంచ పట్టణ యూత్ అధ్యక్షులు హెచ్చు మధు, పాల్వంచ మండల యూత్ అధ్యక్షుడు భూక్యా గిరిప్రసాద్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు బట్టు అరుణ్, ఇల్లందు పట్టణ అధ్యక్షుడు సుమిత్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు రాంబాబు, నసీం, ప్రవీణ్, పవన్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు....

## బిజెపి పార్టీ వలిగొండ మండలం ఓబిసి అధ్యక్షులుగా ఎలిమినేటి వెంకటేష్ ఎన్నిక.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 22. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ ను. బిజెపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి అధిష్టానం వలిగొండ మండలం పార్టీ నాయకులు అధ్యక్షులు బోల్ల సుదర్శన్ సౌజన్యతో అరూరు గ్రామానికి చెందిన ఎలిమినేటి వెంకటేష్ ను మండలం ఓబిసి అధ్యక్షులుగా నియమించినారు. ఎలిమినేటి వెంకటేష్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి ఓబీసీ మండల అధ్యక్షులుగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.
నా ఎన్నికకు సహకరించిన సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డిగ్రీ కళాశాలలకు మొదటి సం" దరఖాస్తులు ఆహ్వానం..

- ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,2024–25 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలకు అర్హులైన పురుషులు మరియు మహిళా అభ్యర్థుల నుండి డిగ్రీ మొదటి సంవత్సరమునకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు.
శుక్రవారం నాడు తన చాంబర్లో డిగ్రీ ప్రవేశమునకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన ప్రిన్సిపాల్ ల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 – 25 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలకు పురుషులు మరియు మహిళా అభ్యర్థుల నుండి డిగ్రీ మొదటి సంవత్సరమునకు ప్రవేశం కల్పించుటకు, గురుకులాల కార్యదర్శి హైదరాబాద్ వారు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలియజేసి నందున వారి ఆదేశానుసారం భద్రాద్రి మరియు ఖమ్మం జిల్లాలో ని గురుకుల డిగ్రీ కళాశాలలు మణుగూరు ( పురుషులు )కొత్తగూడెం (మహిళలు) దమ్మపేట ఏ పివి ప్రాజెక్టు (మహిళలు) మరియు ఖమ్మం (మహిళలు) కళాశాలలో చేరుటకు ఆసక్తిగల అభ్యర్థులు అనగా ఈ విద్యా సంవత్సరం ఇంటర్ మే 2023–24 పరీక్షకు హాజరుగు విద్యార్థులు మరియు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఆయన అన్నారు. అలాగనే దరఖాస్తు చేయు విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదాయం సంవత్సరానకు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారికి 1,50,000/– మరియు పట్టణ ప్రాంతానికి చెందిన వారికి 2.00,000/– లక్షల రూపాయల లోపు ఆదాయం కలిగి ఉండాలని మరియు ఇంటర్ విద్యార్హతలో తప్పనిసరిగా 40% మార్కులు పొంది ఉండాలని, అభ్యర్థులు వారి దరఖాస్తులను అంతర్జాలంలో సమర్పించుటకు %షుషు. "స్రషుస్రబతీబనిబశ్రీఖఎ."వశ్రీఖఅస్త్రుఖు.స్రశీజ.అఅ% వెబ్సైట్ను సందర్శించి వారి వివరాలను పొందుపరిచి, అలాగనే అసక్తి ఉన్న కళాశాలను ఎంచుకోగలరని ఆయన అన్నారు. కావున అర్హులైన అభ్యర్థుల నుండి తమ దరఖాస్తుల స్వీకరించు ఆఖరి తేదీ 12 –4– 2024 వరకు కలదని మరియు ప్రవేశ పరీక్ష తేదీ 28– 4 –2024న జరుగునని, ఇట్టి విషయాన్ని అభ్యర్థులు దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.
కొర్డినేటర్, ఖమ్మం రీజియన్, కే. నరేందర్ ఏ ఓ, ఆర్ సీ ఓ కార్యాలయం, బి .కృష్ణ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం ఏవో మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ . జి .స్వప్న (మణుగూరు), బి.రాజేశ్వరి(కొత్తగూడెం), బి. రోజా (ఆర్ డీ ఓ ,దమ్మపేట), కే మానస(ఖమ్మం) పాల్గొన్నారు.

## పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.....

తగు జాగ్రత్తలు తీసుకోవాలి..



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చు 22.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇతాప రాములు. సుంకిశాల గ్రామం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈ తాప రాములు మీడియాతో.
మాట్లాడుతూ ఈ వేసవికాలంలో విపరీతమైన ఎండలతో పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకు భారీగా పెరుగుతున్నాయి. ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి,అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం బయటకు వెళ్లొద్దు,బాలింతలు, చిన్నపిల్లలు,వృద్ధులు మరింత అప్రమత్తంగా ఉండాలి. శరీరాన్ని డీహైడ్రేట్ చేసే ఆల్కహాల్,టీ, కాఫీ,కార్బొనేటెడ్ కూల్ డ్రింక్స్,అధిక ప్రోటీన్, ఉప్పు,కారం,నూనె ఉండే ఆహారాన్ని తీసుకోవద్దు,బయటకు వెళ్తే తెలుపు రంగు దుస్తులను,టోపీ కానీ తలపాగాధరించి,సాధ్యమైనంత ఎక్కువ నీటిని తీసుకొని వేసవి ఎండ తీవ్రత నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండి, వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## కొలనుపాకలో ఘనంగా రేణుక చార్య జయంతి ఉత్సవం...



సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 22:శ్రీ జగద్గురు రేణుకచార్య జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కొలనుపాక లో కర్ణాటక తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వీరశైవ కళాకారులు అద్భుతమైన కళా ప్రదర్శనను ఇస్తూ రథోత్సవంలో ప్రత్యేకతను కనబరిచారు. ఆయుధాలతో విన్యాసాలు చేస్తూ శివదేవతల వేషాలతో ఆకట్టుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో లక్ష దీపోత్సవం వెలిగించగా ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గంగుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జామియా మజీద్ కమిటి అధ్యక్షుడు గా ఎండి పాషా



ఎండి పాషా అధ్యక్షుడు

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 22
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామంలో శుక్రవారం జామియా మజీద్ కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు అనంతరం నూతన కమిటి ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా గా ఎండీ పాషా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు ఉపాధ్యక్షుడు గా ఎండి బురానోద్దీన్,కార్యదర్శి గా ఎండి హాబీబ్, కోశాధికారి గా ఎండి యూసుబ్ ,జనరల్ సెక్రటరీ గా అబిద్, కార్యవర్గ సభ్యులు గా ఎండీ అన్వర్, ఎండి మహనాజ్, ఎండి అబీబ్, ఎండి ఉస్మాన్, ఎండి యూనుస్ లు ఎన్నికయ్యారు.

## ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో విశ్వాసాన్ని పెంపొందిస్తూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు



సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐ పి యస్. ఆదేశాల మేరకు జిల్లాలో చీమకుర్తి, పామూరు,కంభం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలు మరియు పలు ప్రాంతాల్లో కేంద్ర పోలీసు బలగాలతో సివిల్ పోలీసులు గ్రామాల్లోని ముఖ్యమైన మార్గాల్లో తిరుగుతూ ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయముగా ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని, ఎన్నికలను సజావుగా, సాఫీగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 22.వలిగొండ మండలం అరూర్ గ్రామానికి చెందిన చిలుకమరి శ్రీనివాస చారి %వా%%నరసింహచారి కి సీఎం సహాయ నిధి నుంచి 34 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్ భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సుంకిశాల పరమేష్, బందారు నరసింహారెడ్డి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కొడితల కరుణాకర్ , దామెర అంజయ్య బత్తిని వెంకటేశు, కేదారి నరేష్ రెబ్బాస్ నరేష్ ,పులగల స్వామి జావిద్ పాషా తదితరులు పాల్గొన్నారు..

## బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గా భూరెడ్డి జనమే జయరెడ్డి



సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 22:భారతీయ జనతా యువ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు గా మోటకొండూరు మండలం కాటపల్లి గ్రామానికి చెందిన భూరెడ్డి జనమే జయరెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ నియామక పత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు భూరెడ్డి జనమే జయరెడ్డి మాట్లాడుతూ రాష్టంలో నిరుద్యోగుల సమస్యలు తీర్చడంలో గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆరోపించారు. జిల్లాలో త్వరలో నిరుద్యోగుల సమస్యపై రాష్ట ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం అవుతామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన జిల్లా,రాష్ట నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని యువత సమస్యలపై పోరాడుతూ బీజేవైఎం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలుపు కోసం బిజెవైఎం నాయకులంతా కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించి భువనగిరి గడ్డపై కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.

# సమాచారం ఇవ్వడంలో ఆలస్యమైతే ఖర్చులు భరించాల్సిందే

**"ఉచిత సమాచారం" భారమంతా పిఐఓల పైనే**

సమాచార హక్కు చట్టంలో "ఆలస్యం" అన్న పదం చాలా ప్రాముఖ్యత గలది. సమాచార హక్కు కార్యకర్తలను ఎక్కువగా ఇబ్బంది పెట్టేది సమాచారం ఇవ్వడంలో జరిగే జాప్యమే. కుంటి సాకులతో సమాచారాన్ని అడ్డుకునేది కొందరైతే అవగాహన లేక సమాచారాన్ని ఇవ్వకుండా దరఖాస్తుదారులను తిప్పలు పెట్టే పిఐఓలు కొందరు. అయితే కొంతమంది పిఐఓలు ఉద్దేశ్య పూర్వకంగానే సమాచారాన్ని అడ్డుకుంటూ ఉంటారు. కార్యాలయంలో జరిగిన తప్పులలో పరోక్షంగానో లేక ప్రత్యక్షంగానో వీరి పాత్ర ఉండడమే దీనికి కారణం. ఏదేమైనా ఇలా సమాచారం ఇవ్వకుండా అడ్డుకోవడం వలన సమాచార హక్కు దరఖాస్తుదారులు చాలా ఇబ్బందికి గురవుతారు. అవినీతిని వెలికి తీయడానికి సంధించబడిన సమాచార దరఖాస్తు ఉద్దేశ్యం ప్రశ్నార్ధకంగా మారుతుంది. అయితే దీనికి పరిష్కారమేమిటని సమాచార కార్యకర్తలు బుర్ర బద్దలు కొట్టుకోవాల్సిన అవసరం లేనే లేదు. పిఐఓలు మరియు అప్పీలేట్ అధికారుల ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యానికి సమాచార కమిషన్ గతంలో వెలువరించిన తీర్పులు చెంపపెట్టులాంటివి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్ 2013 లో ఇచ్చిన తీర్పును ఒకసారి పరిశీలిద్దాం.

పూర్వ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని అనకాపల్లికి చెందిన బి.నూకరాజు అనే వ్యక్తి విశాఖ పట్టణం జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో 25.11.2011లో సమాచారాన్ని కోరుతూ దరఖాస్తు చేశాడు. అయితే నెలరోజులు పూర్తయినా జిల్లా పంచాయతీ కార్యాలయంలోని పౌర సమాచార అధికారి నుండి ఎలాంటి సమాచారం రాలేదు. దీంతో అతను 27.12.2011 న అదే కార్యాలయంలోని మొదటి అప్పీలెట్ అధికారి ముందు అప్పీలు చేసుకున్నాడు. ఈసారి దరఖాస్తుదారుని ప్రయత్నం కొంతమేర ఫలించి పౌర సమాచార అధికారి నుండి సమాచారం వచ్చింది. కానీ పౌర సమాచార అధికారి దరఖాస్తుదారుడు కోరిన సమాచారం కావాలంటే 2600 రూ.లు డిపాజిట్ చేయాల్సిందిగా మెమో ఇవ్వడం జరిగింది. అయితే పౌర సమాచార అధికారి సమాచారానికి పొందడానికి అవసరమైన రుసుము వివరాలు రెండు నెలలు ఆలస్యంగా అంటే 25.01.2012 న దరఖాస్తుదారుడికి తెలియజేశాడు. సమాచార హక్కు చట్టం నిబంధనలకు ఇది నిస్సందేహంగా విరుద్ధమైన నిర్ణయం. నిబంధనలు పాటించని పిఐఓ మరియు మొదటి అప్పీలెట్ అధికారులకు వ్యతిరేఖంగా దరఖాస్తుదారుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషన్లో రెండవ అప్పీలు దాఖలు చేశాడు. ఈ కేసును విచారించిన కమీషన్ సమాచార హక్కు దరఖాస్తుకు సమాచారం ఇవ్వడంలో జరిగిన ఆలస్యాన్ని గుర్తించింది. నిబంధనల ప్రకారం దరఖాస్తుదారుడికి అతను కోరిన సమాచారాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశించింది. అంతే కాకుండా అలా ఉచితంగా అందజేస్తున్న సమాచారానికి అయ్యే ఖర్చును పౌర సమాచార అధికారి జీతం నుండి భరించాలని తీర్పు ఇవ్వడమే కాకుండా సమాచారం ఇవ్వడంలో జరిగిన ఆలస్యానికి తగిన కారణాలు చెప్పాలని షోకాజు నోటీసులు కూడా జారీ చేసింది. ఈ తీర్పుతో సమాచారం ఇవ్వడంలో పౌర సమాచార అధికారులు ఎలాంటి ఆలస్యాన్ని లేదా జాప్యాన్ని జరపకూడదని ఒకవేళ జరిగితే దానికి సరైన కారణాలు చూపాల్సిందేనని స్పష్టమైంది. అందుకే పౌర సమాచార అధికారులు సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తుల విషయంలో భాధ్యతగా ఉండాలి. ఒకవేళ కార్యాలయంలో పని ఒత్తిడి అధికంగా ఉన్నట్లైతే ఆ విషయాన్ని సదరు సమాచార దరఖాస్తు దారులకు వ్రాత పూర్వకంగా తెలియజేయాలి. ఇలా దరఖాస్తుదారులకు ఇచ్చే ముందస్తు సమాచారం సమాచార హక్కు చట్టం నిబంధనలు కూడా అంగీకరిస్థాయి. అంతేగానీ మరే ఇతర కారణాలు కూడా సమాచార హక్కు చట్ట నిబంధనలు పాటించని అధికారులను రక్షించలేవని పౌర సమాచార అధికారులు గుర్తించాలి.

(అప్పీలు సంఖ్య 786.ఎస్ఐసి-పివిబి.2012 తారీఖు 21.03.2013 లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషనర్ పి. విజయ్ బాబు ఇచ్చిన తీర్పు ఆధారంగా)



**గంగాధర కిశోర్ కుమార్**
**అంతర్జాతీయ మానవ హక్కులు మరియు నేర నిరోధక సంస్థ శాశ్వత సభ్యులు మరియు ఆర్.టి.ఐ కార్యకర్త**
**సెల్ నెం: 9652980975**

# స్వయంపాలన దినోత్సవం ఘనంగా రెడ్డిపలిలో



**చేగుంట, (సీ కే న్యూస్ )మార్చి 22.** మెదక్ జిల్లా చేగుంట మండలంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రెడ్డిపల్లి నందు ఘనంగా స్వయం పరిపాలక దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఐదవ తరగతికి చెందిన 13 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు వివిధ విషయంశాలను బోధించారు. డీఈవోగా విష్ణువర్ధన్, హెచ్ఎం గా శ్రీవర్షిని వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు విద్యార్థులకు స్వయం పరిపాలక దినోత్సవ ఆవశ్యకతను తెలియజేశారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, అనిత, శ్రీలత, స్వప్న పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ప్రకాశం పోలీసులు..

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు.**



**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)**ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి, ఐ.పి.యస్., సూచనల మేరకు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను నిరోధించడానికి నిరంతరం అప్రమత్తతతో జిల్లా అంతటా వాహన తనిఖీలు ప్రకాశం పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్నారు. అలాగే ద్విచక్ర వాహనాలపై వేళ్ళు వారు హెల్మెట్ తప్పకుండ ధరించాలనే ఉద్దేశంతో వారికీ ఫైన్ విధిస్తూ హెల్మెట్ అవసరాన్ని గురించి అవగాహన కల్పిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ ఎటువంటి నేరాలు జరుగకుండా అనుమానితులను విచారించడం మరియు గస్తీ తిరగడం వంటివి నిరంతరం చేస్తున్నారు.

# ట్రాక్టర్ ఢీ కొని వ్యక్తి మృతి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 22** మఠంపల్లి నుండి హుజూర్ నగర్ కు బైక్ పై ఓ వ్యక్తి వెళుతుండగా మద్దున్ నగర్ ఊరి చివర గంగమ్మ గుడి దగ్గర హుజూర్ నగర్ నుండి ట్రాక్టర్ ఎదురుగా వచ్చి బైక్ ను ఢీ కొనగ ఆ వ్యక్తి ప్రమాదవశాత్తు అక్కడికక్కడే చనిపోయాడని సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

# రాష్ట్రాన్ని డ్రగ్స్ క్యాపిటల్ మారుస్తున్నారు

**రాష్ట్ర టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు దామాచర్ల జనార్దన్**



**22మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ క్యాపిటల్ గా మారుస్తున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు, శ్రీ దామచర్ల జనార్దన్ రావు అన్నారు ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూయువత భవిత చిదిమేస్తున్న జగన్ డ్రగ్ మాఫియాకూనం పూర్ణచంద్రరావు వైసీపీ సీనియర్ నాయకుడుకూనం కుటుంబం మొత్తం వైసీపీ వ్యవస్థాపక సభ్యులేబ్రెజిల్ దేశాధ్యక్షునికి విజయసాయిరెడ్డి ఎందుకు ట్వీట్ చేశారు?సీబీఐ అధికారుల విధులకు ఏపీ ఉన్నతాధికారులు ఎందుకు ఆటంకాలు కల్పించారు?

1. టీడీపీ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో నెం.1 స్థానంలో ఉన్న ఏపీని జగన్ రెడ్డి.. గంజాయి, డ్రగ్ రవాణాలో నెం.1 స్థానానికి చేర్చాడని, విశాఖను స్టేట్ క్యాపిటల్ గా మారుస్తానని చెప్పి.. డ్రగ్ క్యాపిటల్ మార్చారని తెలియజేసారు.
2. వీరభద్రరావు సోదరుడు కూనం పూర్ణచంద్రరావు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం వైసీపీ సీనియర్ నేత, ఇతనికి విజయసాయిరెడ్డితో సన్నిహిత సంబందాలున్నాయి.
3. ఈ కంటెయినర్ లో మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర మత్తు పధార్ధాలున్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొంది.
4. గతంలో విజయవాడలోని అశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో రూ.21 వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు.
5. ఇప్పుడు ఏకంగా డ్రై ఈస్ట్తో కలిపి రూ.50 వేల కోట్ల విలువైన 25 వేల కిలోల మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర డ్రగ్స్ ఉన్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొంది.
6. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఏపీలోనే దొరుకుతున్నాయి. బ్రెజిల

# ఆదరించి అవకాశం ఇవ్వండి

**పార్టీ కోసం రెండు నెలలు మీరు కష్టపడితే భవిష్యత్తులో మీకు అండగా నిలుస్తాలి**



వైఎస్ఆర్సిపి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుపల్లి రామ్ కుమార్ రెడ్డి వైయస్ఆర్సీపీ విజయానికి పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు రెండు నెలల పాటు కష్టపడితే భవిష్యత్తులో మీకు అండగా నిలుస్తానని వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. స్థానిక నేదురుమల్లి నివాసంలో శుక్రవారం డక్కిలి మండలం చాకలపల్లి దళిత వాడకు చెందిన పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు ప్రకాశం నాయుడు సునీల్ మాధవ్ ల ఆధ్వర్యంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు ఆకర్షితులవుతున్నారనీ వారు వైఎస్సార్సీపీలో చేరుతున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘనవిజయానికి కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసులు రెడ్డి, లింగసముద్రం పంచాయతీ వైఎస్సార్సీపీ నాయకులు పి పరందమయ నాయుడు గోవర్ధన్ నాయుడు దేవలపల్లి మాజీ సర్పంచ్ మాదమాల లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పార్టీలో చేరిన వారు వీరే.....

డక్కిలి మండలం చాకలపల్లికి చెందిన టిడిపి కార్యకర్తలు టి వెంకటేశ్వర్లు టీ రాంబాబు, జయ బాలకృష్ణయ్య టి రవి, వెంకటయ్య పుల్లయ్య పెంచలయ్య సుబ్బరామయ్య వెంకటరమణయ్య సురేష్ చిన్నబయ్య సీనయ్య యోగేశ్వరరావు వెంకటేశ్వర్లు బక్కయ్య శివశంకర్ వెంకటాద్రి సిద్దయ్య పెంచలయ్య వెంకటేశ్వర్లు రమణయ్య రంగయ్య రత్నయ్య తదితరులు నేదురు మల్లి సమక్షంలో వైఎస్ఆర్సిపి లో చేరారు వైయస్సార్సీపి గెలుపే లక్ష్యం కావాలి

వైఎస్ఆర్సిపి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో వైయస్సార్సీపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచించారు. వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో శుక్రవారం ఆయనను కలిసిన నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆ నాయకులు తమ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం కార్యాచరణ, పలు రాజకీయ అంశాలను ఆయనతో చర్చించారు. నేదురు మల్లి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూచనల మేరకు వారి నిబంధనలకు అనుగుణంగా పోటీకి అవసరమైన ఏర్పాట్లు, ప్రచార కార్యక్రమాల ప్రణాళికలు ముమ్మరం చేస్తామని తెలిపారు. కలువాయి మండల జె సి ఎస్ కన్వీనర్ మాదాసు పవన్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు నేదరుమల్లి రామ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డక్కిలి మండలం లింగసముద్రం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు పి.పరంధామయ్య నాయుడు గోవర్ధన్ నాయుడు యువజన విభాగం నాయకులు మోహన్ శ్రీనివాసులు నేదురు మల్లిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అదే పంచాయతీకి చెందిన చాపలపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు ప్రకాశం నాయుడు మాధవయ్య నాయుడు సునీల్ తదితరులు నేదురుమల్లి నీ శాలువా కప్పి సత్కరించారు

నేదురు మల్లికి కృతజ్ఞతలు తెలిపిన కోళ్ల ఫారం సెంటర్ వాసులు.

వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని కోళ్ల ఫారం సెంటర్లో రామాలయ నిర్మాణానికి మార్గం సుగమం చేసిన వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి ఆ ప్రాంతవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొంతకాలంగా ఆ ప్రాంతంలో రామాలయ నిర్మాణం పై ఇరు వర్గాల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్న నేపథ్యంలో సున్నితమైన ఆ సమస్యను నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అధికారుల సహకారంతో ఇరువర్గాలను ఒప్పించారు. ఈ క్రమంలో శుక్రవారం కోళ్ల ఫారం సెంటర్లో ఆ ప్రాంతవాసులు సాంప్రదాయబద్ధంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం నేదురుమల్లి నివాసంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని కలిసి శాలువా కప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు

# జిల్లాలోని పదవ తరగతి వ్రాత పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)**ఆంధ్రప్రదేశ్ %గూాజ% పబ్లిక్ పరీక్షలు నేపథ్యంలోప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి, ఐపీఎస్., ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టిష్ట బందోబస్త్ ఏర్పాట్లు చేసిన ప్రకాశం పోలీసులు.



# గ్రామాలలో పర్యటించిన మంత్రి మేరుగు నాగార్జున



**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)**శుక్రవారం నాగులుప్పలపాడు మండలం టి.అగ్రహారం, చీర్వానుప్పలపాడు గ్రామాలలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్ధి %డ% మంత్రివర్యులు డాక్టర్ మేరుగు నాగార్జున

కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

